# 21

# యెహెజ్కేలు: పరవాసిగానున్న ప్రవక్త

**చదువవలసిన అధ్యాయాలు:** 1–5, 8, 9, 11, 12, 14, 16, 18, 20, 22, 24, 28, 33, 34, 36, 37, 40, 43, 47, 48.

### శీర్షిక

యెహెజ్కేలు గ్రంథం దాని రచయిత పేరట పిలువబడింది (1:3). "యెహెజ్కేలు" అంటే, "దేవుడు బలపరచును."

### పూర్వ చరిత్ర

క్రీ.పూ. 597లో రెండవసారి దేశంనుండి వెళ్లగొట్టబడినవారిలో యెహెజ్కేలు బబులోను చెరుకుంటాడు. "కెబారు నదీ" ప్రాంతంలో చెరవాసుల మధ్య అతడు నివసించాడు (1:1, 2), అది యూఫ్రటీసుకు దూరంగా ఉన్న కాలువయైయుండవచ్చు. దానియేలు (దేశంనుండి క్రీ.పూ. 605లో) దేశంనుండి మొదట వెళ్లగొట్టబడిన రాజ నగరులో సేవ చేస్తుండగా, యెహెజ్కేలు చెరగొని పోబడినవారి మధ్య పని చేశాడు (14:12, 20; 28:3).

ప్రవక్తగా యెహెజ్కేలుకు రెండు పనులున్నాయి: (1) యెరూషలేము నాశనానికి ముందు, భావి కాలంలో మంచి కలుగునని తగని విశ్వాసంతో పోరాడడం. బబులోనులో పరవాసిగానున్నవారికి మేలు కలుగుననే నమ్మిక మూడు విషయాలమీద ఆధారపడింది: వారు అబ్రాహాము సంతతి, దావీదు వంశస్థుడొకడు యింకను సింహాసనం మీద ఆసీనుడైయున్నాడు, మరియు దేవుని ఆలయం యింకను నిలిచియుంది. (2) పట్టణం నాశనం చేయబడిన తరువాత, తగని నిరాశతో అతడు పోరాడవలసియుంది.

యెహెజ్కేలు పలు రకాలైన ఉపదేశపు పద్ధతులను ఉపయోగించవలసియుంది. ఏమి సంభవించబోతుందో "తెలుపుటకు గాను" దేవుడు యెహెజ్కేలును పలు విధాలుగా ఆడమన్నాడు. ఈ సింబాలిక్ కార్యాల్లో అనేకాలు యెహెజ్కేలు మీద కఠినంగా ఉండేయి. గ్రంథంలో బహు కష్టమైన భాగము దర్శనాలు. దర్శనాల వివరాల్లోనికి వెళ్లి దర్శనం ద్వారా చెప్పబడే ప్రధానమైన ఉద్దేశాన్ని గుర్తించలేకపోవచ్చు. ప్రాథమిక సత్యం యొక్క సంపూర్ణ దృశ్యాన్ని చూడడానికి ప్రతి దర్శనాన్ని ఆలోచించాలి.

**అవుట్‌లైన్**

I. యెరూషలేము నాశనానికి ముందు: తీర్పును ప్రచురించువాడు (1-24).
   A. చెరగొనిపోబడిన అయిదవ సంవత్సరం (1-7).
      1. యెహెజ్కేలు యొక్క పని (1-3).
      2. యెరూషలేం నాశనం ప్రవచింపబడింది (4-7).
   B. చెరగొని పోబడిన ఆరవ సంవత్సరం (8-19).
      1. యెహెజ్కేలు దర్శనం - యెరూషలేముకు ప్రయాణం (8-11).
      2. అవిశ్వాసురాలైన భార్య యొక్క దృష్టాంతం (16).
   C. చెరగొని పోబడిన ఏడవ సంవత్సరం (20-23); ఇశ్రాయేలు యూదావారి పాపములు.
   D. చెరగొని పోబడిన తొమ్మిదవ సంవత్సరం (24).
      1. ముట్టడి ఆరంభమౌతుంది, యెహెజ్కేలు భార్య చనిపోతుంది.
      2. యెహెజ్కేలు మూగవాడౌతాడు.

II. ముట్టడి, నాశనం: అన్య దేశాలకు వ్యతిరేకమైన ప్రవచనాలు (25-32).

III. యెరూషలేము నాశనం తరువాత: ఆదరణను ప్రకటించువాడు (33-48).
   A. చెరకు కొనిపోబడిన 12వ సంవత్సరం (33-39; 32:17; 33:21 గమనించు).
      1. ఇవ్వబడిన పని సరిక్రొత్తదిగా చేయడం (33); యెరూషలేము కూలిపోయిందనే వార్త వస్తుంది.
      2. ఇశ్రాయేలు కాపరులపై ఫిర్యాదు (34).
      3. దేశం తిరిగి నివాస యోగ్యమౌతుంది దేశం ఉజ్జీవింపజేయ బడుతుంది (36, 37).
   B. చెరగొని పోబడిన 25వ సంవత్సరం (40-48); దేవాలయం పునర్ నిర్మాణ దర్శనం.

**యెహెజ్కేలునుండి పాఠాలు**

యెహెజ్కేలు ప్రసంగీకుని రెండు విధములైన పనిని చూపుతుంది: బాధింపబడినవారిని ఆదరించడం, నిర్విచారంగా ఉన్నవారిని బాధపరచడం.

దేవుని వాక్యాన్ని ప్రచురించువారంగాను ఉపదేశకులంగాను, ప్రతి ఒక్కరిని మార్పు చేయడం మన బాధ్యత కాదు, గాని దేవుని సందేశాన్ని నమ్మకముగా ప్రకటించడం (3:17). అలా మనం చేసినప్పుడు, మన బాధ్యతను నెరవేర్చినవారమైయుంటాం - హృదయపు మార్పుతో మన శ్రోతలు స్పందించినా లేకపోయినా (3:18-21; 33:7-9).

మానవ జీవులంగా, మన సమస్యలకొరకు యితరులను మనం నిందించగోరతాం.

కొందరు వారి పరిసరాలను నిందిస్తూ ఉంటారు. మానవుల సమస్యలన్నింటికి మతస్థులు ఆదామును నిందిస్తుంటారు. ఇశ్రాయేలీయులు వారి పితరులను నిందించారు (18:2). ఏదియెలాగున్నా, బైబిలు వ్యక్తిగతమైన బాధ్యతను ఉపదేశిస్తుంది; మన సొంత పాపములకును వాటి పర్యవసానంకొరకును మరొకరిని మనం నిందించకూడదు (18:3, 4, 19, 20)!

అబద్ధపు కాపరులను గూర్చి యెహెజ్కేలులోని భాగం (34:11–31) దేవుని కాపరులు (పెద్దలు) నేడు చదువవలసియుంటుంది (1 పేతురు 5:1–3). నేటి ప్రధాన కాపరి ప్రభువైన యేసు (యోహాను 10:8–11; హెబ్రీయులకు 13:20; 1 పేతురు 2:25, 5:4).

దేవాలయపు దర్శనం (40–48) అటు జెరుబ్బాబెలు దేవాలయాన్ని గాని, హేరోదు దేవాలయాన్నిగాని సూచించదు. ఆ కట్టడాలు యెహెజ్కేలులోవంటివి కావు సరిగదా, భవిష్యత్ వెయ్యేండ్ల కాలం అనబడేదాని బ్లూ ప్రింట్‌ను గూర్చినది కానే కాదు. ఆ కాలంలో జంతు బలులు యింకను చేయబడుతునే ఉండేవి (43:18నుండి.), ప్రభువైన యేసు యొక్క బలి తరువాత అవి తొలిగించబడ్డాయి (హెబ్రీయులకు 10). ఈ దర్శనము క్రైస్తవ యుగానికి సంబంధించినదైయుండవచ్చు, దేవుని ప్రజలు, సంఘం దేవుని నివాస స్థలం లేక దేవాలయమైయుంటారు (1 కొరింథీయులకు 3:16). ప్రవచనం యేసుక్రీస్తువారి ఆత్మసంబంధమైన బలిని సూచించవచ్చు (హెబ్రీయులకు 9:11–15, 23–28) మరియు త్యాగపూరితమైన క్రైస్తవ సేవను సూచించవచ్చు (రోమా 12:1).

---

## ఎండిన యెముకల లోయ (యెహెజ్కేలు 37:1-14)

ఇశ్రాయేలీయులను బబులోనుకు చెరగొని పోవువారిలో యెహెజ్కేలు రెండవ గుంపులో వెళ్లతాడు. యెరూషలేము నాశనం చేయబడక ముందు చెరగొనిపోబడిన యూదులతోపాటు అతడు బబులోను వచ్చి చేరుకుంటాడు. (మూడవ అంచలో యెరూషలేము నాశనం చేయబడింది.) అతడు వచ్చినప్పుడు చెర నివాసులు యెరూషలేము నాశనం చేయబడదనియు, వారు త్వరలో తిరిగి యెరూషలేము వెళ్లుదురనియు విశేష నిరీక్షణను పెట్టుకొనియున్నారు. యెరూషలేము నాశనం చేయబడుతుందని జనులు విననిష్టములేని సందేశాన్ని యిచ్చునట్లు దేవుడు అతనికి పనిపెట్టాడు. యెరూషలేము కూలిపోయింది. దేవాలయం నాశనం చేయబడింది. ప్రాకారం కూల్చబడింది – బందీలు నిరాశలో చిక్కుకొనిపోయారు. అప్పుడు యెహెజ్కేలు సందేశం నిరీక్షణను రేకెత్తించునదై యుంది. మేలైన రోజులు ముందున్నాయి. జనులు మారుమనస్సు పొందితే, దేవుడు వారిని తమ దేశానికి తోడుకొనిపోతాడు. ఈలాటి నిరీక్షణతో కూడినవాటిలో తేటైన ఒకదాన్ని చూద్దాం.

I. ఎండిపోయిన పాత ఎముకలకు సహితం నిరీక్షణ ఉంది (37:1–14).
   A. దర్శనం: 1–10 వచనాలు.

1. ఎండిన యెముకలతో నిండిన లోయలోనికి యెహెజ్కేలు కొనిపోబడతాడు. యుద్ధములో రాలిపోయిన సైనికుల ఎముకలు సూర్యరశ్మితో మాడ్చబడుతూ, చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. ఎముకలు పాతవి ఎండిపోయి ఉన్నాయి.
2. ఎండిన యెముకలకు ప్రకటించుమని దేవుడు యెహెజ్కేలుకు ఆజ్ఞాపిస్తాడు.
3. ప్రకాశమానమైన దృశ్యంలో, ఎండిన యెముకలలోనికి జీవం ప్రవేశించింది.
    ఎ. అప్పుడు శబ్దము, కదలిక ఆరంభమయ్యింది.
    బి. ఆ ఎముకలు అస్థిపంజరంగా తయారయ్యింది నరములు కండరాలు ఏర్పడ్డాయి. చివరి చర్మము కండరాలను కప్పింది. ఇప్పుడు లోయ మృత దేహాలతో నిండిపోయింది.
    సి. దేవుని శ్వాస ఆ శరీరాల్లో ప్రవేశించి, సైన్యంగా నిలిచి, దేవుని కొరకు యుద్ధము చేయ మరోసారి సిద్ధంగా ఉంది.

B. వివరణ: 11–14 వచనాలు.
1. ఆ ఎముకలు ఇశ్రాయేలు ఇంటివారు, నిరాశతో నింపబడియున్నారు. దేవుడు వారికి నూతన జీవమిచ్చి తిరిగి వారి దేశంలో వారిని పునరుద్ధరించగలడు. వారు తమ విశ్వాసాన్ని దేవునిమీద నిలిపియుండవలసియుంది!
2. చెరలోనుండి ఇశ్రాయేలీయులు తమ స్వదేశానికి వచ్చినప్పుడు నెరవేర్చబడింది. ఎండిన యెముకలను దేవుడు జీవంచే పునరుద్ధరించాడు!

II. మనకు కూడ నిరీక్షణ ఉంది!

A. మనం నిరాశచే చుట్టబడియున్నాం.
1. లోకంలో ఎండిన యెముకలున్నాయి.
    ఎ. జాతీయ అంతర్జాతీయ జీవితపు ఎండిన యెముకలు.
    బి. వ్యక్తిగత జీవితపు ఎండిన యెముకలు.
2. సంఘములో సహితం ఎండిన యెముకలు ఉండవచ్చు. *ఆత్మసంబంధమైన జీవితం* లేకుండ పోవచ్చు. మనం నిరాశతో నింపబడవచ్చు (లూకా 24:21).
    ఎ. స్థానిక సంఘం యొక్క ఎండిన యెముకలు.
    బి. వ్యక్తిగతమైన ఎండిన యెముకలు: మన కలలు, మన కోర్కెలు నేలను పడవేయబడవచ్చు. కొందరికి అనుదినము చివరి దినంగా కన్పించవచ్చు. కొంచెం కాంతిహీనంగా ఉండవచ్చు.

B. మనకు నిరీక్షణ కావాలి (1 కొరింథీయులకు 13:13)!
   1. నిరీక్షణ యొక్క ప్రాముఖ్యత (రోమా 8:24; తీతు 1:2).
   2. సంగతులు మేలుగా మారిపోతాయనే తేటగాలేని అవకాశంనుండి నిజమైన నిరీక్షణ కలుగదు. కాని, నిజమైన నిరీక్షణ ఒక వ్యక్తిలో.
      ఎ. కీర్తన 42:5; రోమా 4:18; 10:11 చదువు (2 కొరింథీయులకు 11:24–27 చూడు).
      బి. దేవుని అద్భుతమైన వాగ్దానాలను తలంచు (మత్తయి 17:20; యోహాను 14:14; 16:33; మత్తయి 28:20; రోమా 8:28; యోహాను 14:1–6). ఈ వాగ్దానాలు విశ్వాసము విధేయతలతో ఆయనను హత్తుకున్నవారికి సొంతమౌతాయి.

ముగింపు

A. నిరీక్షణను తీసికొందాం; మన జీవితపు ఎండిన యెముకలను దేవుడు పునరుద్ధరించగలడు!

B. ఈ నిరీక్షణ నీకు యివ్వబడడానికి దేవునితో నీకు సంబంధముందా? కీర్తన రచయిత యిలా అంటున్నాడు, “నా ప్రాణమా, నీవు ఏల క్రుంగియున్నావు? నాలో నీవేల తొందరపడుచున్నావు? దేవునియందు నిరీక్షణయుంచుము, ...” (కీర్తన 42:5).